www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

| సంపుటి : 14 | సంచిక : 40 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3, ఆదివారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 40 | Rangareddy | Editor : Yela Purushotham | 3,Sunday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్ కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

## కోరుట్లలో ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం




కోరుట్ల మే 2 (నగర నిజం): కోరుట్ల పట్టణంలోని సీఎంఆర్ గార్డెన్స్‌లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనులపురోగతిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులను వెంటనే పరిశీలించి అర్హులైన వారికి పరిష్కారం అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ, భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అంశాల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారులను నేరుగా సంప్రదించాలని ఆమె సూచించారు. అనంతరం బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ ఎల్బీనగర్ శాఖ ప్రభంజనం




ఎల్బీనగర్, మే 2 (నగర నిజం) : తెలంగాణలో విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల ఎల్బీనగర్ శాఖ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు. ఈ విషయాన్ని దిల్‌సుఖ్‌నగర్ జోన్ సహాయ ప్రధాన నిర్వాహక అధికారి ఏజిఎం, యం.వెంకట్ రెడ్డి వెల్లడించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, పద్ధతిగా రూపొందించిన చదువు ప్రణాళికలు, తరచూ నిర్వహించిన పరీక్షలు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి 597 మార్కులు సాధించి సంస్థ ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్లగా, చిగిలిపల్లి ఉర్విష్ 591 మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఎల్బీనగర్ శాఖ నుంచి 26 మంది విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించగా, 77 మంది విద్యార్థులు 570కి పైగా మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 99.75గా నమోదు కావడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

రీజనల్ ఇన్‌చార్జ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలను సాధించేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, బోధన సిబ్బందిని పాఠశాలలో ఘనంగా అభినందించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సమన్వయకర్త పుల్లారావు, ముఖ్య నిర్వాహక అధికారి ఐపీఎల్ నాగరాజు, ప్రిన్సిపాల్ ఉమ, అకాడమిక్ డీన్లు వెంకట్, అంజయ్య, పదవ తరగతి ఇంచార్జ్ నాయుడు, పరిపాలన అధికారి మల్లేష్, వైస్ ప్రిన్సిపాల్ శైలజతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి

**బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, మే 2 (నగర నిజం) ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియలో నివసించే చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి రూ.2 లక్షల ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. చంద్రశేఖర్ రెడ్డి నరాలకు సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతుండగా, ఆపరేషన్ ఖర్చులను భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల ఆరోగ్య రక్షణలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నర్సింహా రావు, రుద్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూపరింటెండెంట్ లావణ్యకు ఘన సన్మానం

**స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంగా భావోద్వేగ వీడ్కోలు**
**కుటుంబం కోసం ఉద్యోగాన్ని త్యాగం చేసిన లావణ్యకు ప్రశంసలు**



ఎల్బీనగర్, మే 2 (నగర నిజం): హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా సేవలందించిన ఎ. లావణ్య రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు. చిన్న వయసులోనే ఉద్యోగంలో చేరిన లావణ్య అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపల్ డా. పి. సురేష్ బాబు పేర్కొన్నారు. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అమెరికాలో ఉన్న భర్త, పిల్లలతో కలిసి ఉండాలనే నిర్ణయంతో, ఇంకా 20 సంవత్సరాలకు పైగా సర్వీసు మిగిలి ఉన్నప్పటికీ స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం ఆమె కుటుంబపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. తండ్రి వారసత్వంగా వచ్చిన ఉద్యోగాన్ని గౌరవంగా కొనసాగిస్తూ, 20 సంవత్సరాల సేవ పూర్తి చేసిన తర్వాతే విరమణ తీసుకోవడం ఆమె బాధ్యతాయుతమైన వైఖరిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. కళాశాలలో పనిచేసిన కాలంలో సహోద్యోగులతో కుటుంబ సభ్యుల్లా మెలుగుతూ సేవలందించిన విధానం అందరి మన్ననలు పొందిందని చెప్పారు. ఈ సందర్భంగా లావణ్యను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపల్ ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, డా. యాదగిరి, డా. గీత నాయక్, డా. శశిధర్, డా. యాదగిరి రెడ్డి, డా. మక్క, డా. దుర్గాప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జయలక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆమెతో పనిచేసిన పూర్వ సహచరులు పాల్గొన్నారు.



# పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేష్ గౌడ్‌కు ఘన సన్మానం



పెబ్బేరు, మే 2 (నగర నిజం) : బదిలీపై పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్సై వెంకటేష్ గౌడ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు కలిసి ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాపర్ల విక్రమ్ గౌడ్, వెంకటాపూర్ మాజీ ఎంపిటిసి దామోదర్ గౌడ్, గుమ్మడం తాండ మాజీ సర్పంచ్ రంగదాసు నాయక్, సుగురు సర్పంచ్ యాదమ్మ, పరశు రామ్ యాదవ్, శాఖాపూర్ వై మాజీ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఎస్సై వెంకటేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, స్థానిక సమస్యల పరిష్కారంలో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమం సాదాసీదాగా సానుకూల వాతావరణంలో జరిగింది.

# వనపర్తి పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**వనపర్తి మున్సిపల్ సర్వసభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా :నగర నిజం మే 2 వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయంలోని శనివారం నాడు సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది థై బజార్ రద్దు మార్కెట్ రుసుము వసూలను రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది.వనపర్తి మున్సిపల్ సర్వసభ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి కమిషనర్ , వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పాల్గొని మున్సిపల్ సర్వసభ సమావేశాల కీలక అంశాలు గురించి ప్రస్తావన తీసుకువచ్చి పారిశుద్ధ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, పన్నులు, వార్షిక బడ్జెట్, ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్ సంబంధ సమస్యలు, వంటి కీలకమైన పట్టణ నిర్వహణ అంశాలపై చర్చించారు.వనపర్తి పట్టణ అభివృద్ధి పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. నిర్లక్ష్యం వహించే అధికారులను సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు వనపర్తి పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు అధికారులు అందరు కట్టుబడి పని చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న జై భవాని యూత్ అసోసియేషన్



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 2:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం 2008లో ప్రారంభ మైన జైభవాని యూత్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఇప్ప టివరకు 8,000 మందికి పైగా రక్తదానం చేయించినట్లు యూత్ సభ్యులు వినోద్ కుమార్ తెలిపారు. ఎవరికి ఎప్పుడు ఎక్కడ అవసరమైన రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. పట్టణానికి చెందిన జై శ్రీరామ్ అశోక్, బజరంగ్ దళ్ రజనీ కాంత్ ప్రారంభించినఈ అసోసియేషన్ ఎంతోమందికిపునర్జన్మను అందించారు.ఇంతటీ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వారందరికీ తాండూర్ పట్టణ ప్రజలు, ప్రముఖులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజే స్తున్నారు. వికారాబాద్ జిల్లాలో ఎవరికైనా రక్తం అవసరం వస్తే 89789 67484, 98496 48873 నెంబర్లకు సంప్రదించాలనిఅన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు వేతనాలు చెల్లించాలి - నర్రా గిరి

**శంషాబాద్ లోని లేబర్ అడ్డా వద్ద కార్మికులతో నర్రాగిరి సమీక్ష**

**పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని గిరి డిమాండ్**



రాజేంద్రనగర్, మే 2 (నగరనిజం ప్రతినిధి): దేశవ్యాప్తంగా పెరిగిన నిత్యావసర వస్తువులకు ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం నేత నర్రాగిరి డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదని, దీంతో చాలీచాలని వేతనాలతో కార్మికులు అవస్థలు పడుతున్నారని గిరి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద కార్మికులతో సమావేశమైన నర్రాగిరి.... వారి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నర్రా గిరి.... పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తాపీ మేస్త్రీకి దినసరి కూలీ 1300, ప్లంబర్ వర్క్, పెయింటింగ్, ఎలక్ట్రిషన్ వర్క్ చేసే కార్మికులకు 1200 దినసరి కూలీగా చెల్లించాలని నర్రాగిరి డిమాండ్ చేశారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో పారా పని చేసే కార్మికులకు రోజు కూలీగా 1000 రూపాయలు, లేబర్ అడ్డ మీద పనిచేసే మహిళలకు 900, కాంక్రీట్ పనిచేసే కార్మికులకు 1050, మట్టి పని చేసే ఒక జత కూలీలకు (ఇద్దరికీ కలిపి) 2000 రూపాయల చొప్పున రోజు కూలి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు లేబర్ అడ్డాల వద్ద నుండి కార్మికులను పనిలోకి తీసుకువెళ్లే యజమానులు ముందుగా వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్నదా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉంటేనే కార్మికులకు పనిలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. దేశవ్యాప్తంగా దినదినానికీ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగడం లేదని నర్రా గిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ ఏఐటీయూసీ కార్యదర్శి గిలక రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరం: అదనపు కలెక్టర్ కిరణ్మయి

**షాద్‌నగర్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక సమావేశం -- మహిళా సంఘాలకు రూ.238 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ**





రంగారెడ్డి, మే 2 (నగర నిజం):రంగారెడ్డి జిల్లా, మే 2: పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలని, వారి ప్రవర్తనను సమీక్షిస్తూ సరికొత్త సవాళ్ల నుంచి రక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు. శనివారం షాద్‌నగర్‌లోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా పాల్గొన్నారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను వివరించగా, సభలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముఖ్య అతిథులు సందర్శించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోకుండా నియంత్రించాలని, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 14 సంవత్సరాలు దాటిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ (హెచ్ పి వి) టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అనుమానాస్పద లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా 1908 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రైతు భరోసా, పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూ.238 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీత, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో బీజేపీ కార్యకర్తల విస్తృత సమావేశం మే 10 సభ విజయవంతానికి పిలుపు

**ప్రధాని మోదీ సభను చారిత్రాత్మకంగా నిలపాలని నేతల పిలుపు -- నవజీవన్ రెడ్డి**





ఎల్బీనగర్, మే 2 (నగర నిజం): నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశంలో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తెలంగాణ పర్యటనకు రానున్న సందర్భంగా మే 10న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మే 10న జరగబోయే ప్రధానమంత్రి మోదీ సభను చారిత్రాత్మకంగా నిలిపేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయిలో చురుకుగా పనిచేసి, ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, అదే అభివృద్ధిని రాష్ట్రంలోనూ తీసుకురావాలంటే బీజేపీకి మద్దతు అవసరమని పేర్కొన్నారు. యువత, మహిళలు, కొత్త ఓటర్లను సభకు భారీగా తరలించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనాగ్రహ మహాసభ విజయవంతానికి నాగోల్‌లో బీజేపీ కీలక సమావేశం

**మే 10న పరేడ్ గ్రౌండ్‌లో మోదీ సభను చారిత్రాత్మకంగా నిలపాలని నేతల పిలుపు**







ఎల్బీనగర్, మే 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్రానికి మే 10న రానున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జనాగ్రహ మహాసభను విజయవంతం చేయడానికి నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో విస్తృత స్థాయి సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. మే 10న జరగబోయే జనాగ్రహ మహాసభకు భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరై సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. సభ విజయవంతం కోసం ప్రతి బూత్ స్థాయి నుంచి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. ప్రజల్లో పార్టీ సందేశాన్ని విస్తృతంగా చేర్చడం ద్వారా ఈ సభను తెలంగాణ రాజకీయాల్లో మైలురాయిగా నిలపాలని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ మాజీ కార్పొరేటర్లు, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు. ఆయన డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సభ ఏర్పాట్లపై చర్చించి, పెద్ద ఎత్తున ప్రజలను తరలించే విధంగా ప్రణాళికలు రూపొందించారు. పార్టీ బలోపేతానికి నాయకత్వానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
3 ఆదివారం,మే,2026

# మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి

## - ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ -

**శంషాబాద్ మరిది తొండుపల్లి లోని మనస్వి గార్డెన్ వేదికగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మోడీ సన్నాహక సమావేశం**

**ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన డాక్టర్ లక్ష్మణ్**








రాజేంద్రనగర్, మే 2 (నగరనిజం ప్రతినిధి) : హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ వేదికగా మే 10వ తేదీన తలపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ జనాగ్రహ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్నందున మోడీ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మే 10వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన నరేంద్ర మోడీ జనాగ్రహ బహిరంగ సభ నేపథ్యంలో శనివారం నాడు శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి మనస్వి గార్డెన్ వేదికగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి డాక్టర్ లక్ష్మణ్ ప్రసంగించారు. సందర్భంగా మాట్లాడిన డాక్టర్ లక్ష్మణ్.... ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలు జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు వేలాదిగా మోడీ బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును ఓడించి సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని డాక్టర్ లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.డీ లిమిటేషన్ తో దక్షణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాయని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వెల్లడించి కాంగ్రెస్ దాని మిత్రపక్షాల నిజస్వరూపాన్ని బట్ట బయలు చేయడానికి హైదరాబాద్ వేదికగా జనాగ్రహ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా మూడవసారి పదవీ బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్నందున మోడీ పర్యటనను జయప్రదం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ వీరేందర్ గౌడ్, పార్టీ రాష్ట్ర నేతలు ప్రేమేందర్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, పార్టీ సీనియర్ నేతలు అందెల శ్రీరాములు యాదవ్, అందే బాబయ్య ముదిరాజ్, తోకల శ్రీనివాస్ రెడ్డి (కార్పొరేటర్), కొమురయ్య, మల్లేష్ యాదవ్, జోగు రవి తో పాటు రాష్ట్ర పార్టీ పదాధికారులు, జిల్లా పదాధికారులు, డివిజన్ల ఇన్చార్జిలు, మండల, డివిజన్, మున్సిపల్ అధ్యక్షులు, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు వై దేవేందర్ రెడ్డి, వై నారాయణ యాదవ్, బి.జ్ఞానేశ్వర్,బీజేవైఎం నేతలు బాత్కు శ్రీనివాస్ యాదవ్, కొలను జగ్జీవన్ రెడ్డి, వంశీ యాదవ్, విజయభాస్కర్ రెడ్డి తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చనిపోయాడు.... కానీ కుమారుడి పెళ్లికి వచ్చి ఆశీర్వదించాడు





**శంషాబాద్ లో మహేష్ బాబు గురుస్వామి పెళ్లి వేడుకలో ఏఐ టెక్నాలజీ సంచలనం**

**చనిపోయిన తండ్రి ఏఐ టెక్నాలజీ తో భువి నుండి దివికి వచ్చి కొడుకు, కోడల్ని ఆశీర్వదించిన బాబు గురుస్వామి**



రాజేంద్రనగర్, మే 2 (నగరనిజం ప్రతినిధి)రోడ్డు ప్రమాదంలో చనిపోయిన తండ్రి ఏడాది తర్వాత భువి నుండి దివికి దిగివస్తే.... భువి నుండి దివికి వచ్చిన కుమారుడి వివాహ వేడుకకు హాజరుకావడమే కాకుండా కొడుకు, కోడల్ని అక్షింతలు వేసి ఆశీర్వదిస్తే.... భర్త అర్ధాంతరంగా తనువు చాలించాడని గుండెలు అవిసేలా రోధిస్తున్న అర్ధాంగి చెంతకు చేరి వివాహ వేడుకలో పాల్గొంటే..... ఇదంతా వింటుంటే అంతా ఆశ్చర్యంగా ఉంది కదూ... అయితే ఇది నిజం కాకపోవచ్చు కానీ ఏఐ టెక్నాలజీ అద్భుతాన్ని సృష్టించింది.... వివాహ వేడుకకు హాజరైన అతిథులను ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ తంతుకు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వైఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వేదికగా మారింది. వివరాల్లోకి వెళితే.... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని సాతంరాయి గ్రామానికి చెందిన దివంగత బాబురావు గురుస్వామి అయ్యప్ప స్వామి భక్తుడు. శంషాబాద్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1986 లో పదో తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసిన బాబురావు.... ఆ తర్వాత అయ్యప్ప స్వామి సేవకు అంకిత వయ్యారు. అయ్యప్ప గురు స్వామిగా మారిన బాబురావు.... ఏడాది క్రితం శంషాబాద్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కడదాకా అయ్యప్ప స్వామి సేవలో తరించిన బాబు గురుస్వామి.... ఆఖస్మిక మరణంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు అయ్యప్ప భక్తులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే బాబు గురుస్వామి మృతి అనంతరం ఆయన కుమారుడు మహేష్ బాబు సైతం అయ్యప్ప సేవకు అంకిత అయ్యారు. అయితే మహేష్ బాబు గురు స్వామి కి ఉష అనే యువతితో వివాహం నిశ్చయం అయ్యింది. ఈ మేరకు శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్ వేదికగా మహేష్ బాబు గురుస్వామి - ఉష వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. అయితే వివాహ వేడుక సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులంతా ఏడాది క్రితం చనిపోయిన బాబు గురు స్వామికి సంబంధించి ఏఐ టెక్నాలజీ తో వీడియోను తయారు చేయించారు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి దివి నుండి భువికేగిన బాబు గురుస్వామి కుమారుడి పెళ్లి తంతు చూడడానికి భువి నుండి దివికి దిగివచ్చినట్లుగా ఏఐ టెక్నాలజీతో వీడియోను తయారు చేయించారు. ఈ వీడియోలో భువి నుండి దివికి దిగి వచ్చిన బాబు గురుస్వామి తన సతీమణి ఓరుగంటి రజినీతో కలిసి వివాహ వేడుకకు హాజరైనట్లుగా, కొడుకు కోడల్ని అక్షింతలు వేసి ఆశీర్వదించినట్లుగా వీడియో రూపొందించారు. వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం దివంగత బాబు గురుస్వామి అందరికీ టాటా చెబుతూ దివి నుండి భువికేగినట్లుగా వీడియోను తయారు చేయించి వివాహ వేడుకలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శన వివాహ వేడుకకు హాజరైన అయ్యప్ప భక్తులతో పాటు, బంధుమిత్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఏడాది క్రితం చనిపోయిన బాబు గురుస్వామి మళ్లీ తిరిగి వచ్చి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొన్నట్లుగా కళ్ళ ముందు కదలాడడంతో ఆ దృశ్యాలను చూసి తమను తామే నమ్మలేకపోయారు బంధుమిత్రులు. ఏఐ టెక్నాలజీతో రూపొందించిన ఈ అద్భుత వీడియో అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది.



# జనాగ్రహ మహాసభ విజయవంతానికి నాగోల్‌లో బీజేపీ కీలక సమావేశం





## మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మోదీ సభ విజయవంతానికి నేతల పిలుపు

ఎల్బీనగర్, మే 2 (నగర నిజం):
రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్ నియోజకవర్గం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది.



మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రబారి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నేతలు మాట్లాడుతూ, మే 10న జరగబోయే సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సభకు తరలించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, తన డివిజన్ పరిధిలోని బీజేపీ శ్రేణులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. మే 10 సభను విజయవంతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన తెలిపారు.




# మేడ్చల్ కోర్టు ప్రాంగణంలో నూతన జిల్లా సెషన్ కోర్టు హాల్ ప్రారంభం

మేడ్చల్, 02 మే (నగర నిజం) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జిల్లా సెషన్ కోర్టు హాల్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.నూతన కోర్టు హాల్‌ను జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించి వేడుకను ప్రారంభించారు. అనంతరం నూతన కోర్టు హాల్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, న్యాయమూర్తుల ఛాంబర్లు పరిశీలించారు. పెరుగుతున్న కేసుల నేపథ్యంలో కక్షిదారులు, న్యాయవాదులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, న్యాయ ప్రక్రియ వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ కోర్టు హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ స్థాయి సభ

రంగారెడ్డి, మే 3, (నగర నిజం) : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ స్థాయి సమావేశం కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు తెలంగాణ గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం సభలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాలను అందరికీ చేర్చేందుకు కృషి జరుగుతుందని చెప్పారు. గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని వివరించారు. అర్హులైన వారికి ఇళ్లు అందించడం ప్రభుత్వ